



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, మే 7, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## రేవంత్ రెడ్డివి

**కేసీఆర్‌ను అంటే నీ నాలుక చీరేసే రోజు వస్తుంది**
**బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని జోస్యం**

# దివాళాకోరు రాజకీయం




**రేవంత్ రెడ్డికి చేతకాకుంటే అడ్డమైన హామీలు ఇచ్చినందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్**

**రేవంత్ రెడ్డి కుర్చీ కూడా స్థిరంగా లేదు..**

**రేవంత్ వ్యాఖ్యలు రాష్ట్ర భవిష్యత్‌కు శాపం**

**షేర్ ఆటో వాడినట్టు.. హెలికాప్టర్‌ను వాడుతున్నరు..**

**రేవంత్ కేబినెట్‌పై కేటీఆర్ విమర్శలు**

**సిఎం అనుభవ రాహిత్యం బయటపడుతోంది**

**కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోంది**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు**

**హైదరాబాద్:** 'నన్ను కోసినా ఉన్న ఆదాయానికి మించి ఉద్యోగులకు పైసా ఇవ్వలేను' అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... స్వతంత్ర భారతదేశంలోనే అత్యంత అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని, ఉద్యోగుల త్యాగాల గురించి ముఖ్యమంత్రికి ఇసుమంత కూడా తెలియదని తీవ్ర స్థాయిలో విమర్శించారు. తెలంగాణ ఎన్జీవోల త్యాగల స్ఫూర్తితో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, ఉద్యోగులకు మాజీ సీఎం కేసీఆర్ 73 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారన్నారు. ఉద్యోగాలు పోయినా.. తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యోగులపై సీఎం రేవంత్ రెడ్డి మాటలు బాధాకరమని అన్నారు.

**తెలంగాణను శపిస్తే సహించం..**

కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పిందే ఉద్యోగులు మిగతా 2లో



### కాంగ్రెస్ ఖేల్ ఖతం..

# దుకాణం బంద్

**ప్రభుత్వాన్ని నడిపే స్థితిలో లేని రేవంత్**

**ఆయన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్న బండి**

**రాజన్నసిరిసిల్ల:** ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కాంగ్రెస్ చేతులెత్తేసిందని, సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. సిఎం రేవంత్ వ్యాఖ్యలతో ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఖేల్ ఖతం, దుకాణ్ బంద్ అంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సీఎం స్వయంగా చేసిన వ్యాఖ్యలే వారి వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేశారని మిగతా 2లో

# దివాళా తీసింది

## తెలంగాణ కాదు..కాంగ్రెస్



**నెలకు 20వేల కోట్ల ఆదాయం వస్తున్నా అదుపు లేదు**

**సిఎం రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఈటెల రాజేందర్**

**హైదరాబాద్:** తెలంగాణ దివాళా తసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ఫైరయ్యారు. దీవాళా తీసింది తెలంగాణ మిగతా 2లో

---

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# ముక్కు సూటి మనిషి

**అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉంది**

**గత ప్రభుత్వం నిర్వాకంపైనే సిఎం మాట్లాడారు**

**ఉద్యోగుల రిటైర్మెంట్ ఎందుకు పెంచారో తెలియదా?**

**కాళేశ్వరం కోసం లక్షకోట్లు ఎందుకు పెట్టారో తెలియదా**

**కెటిఆర్ వ్యాఖ్యలపై మీడియా చిట్‌చాట్‌లో శ్రీధర్ బాబు**

**సిఎం వ్యాఖ్యల్లో నిజాయితీ ఉంది**

**బిఆర్ఎస్ లాగా బుకాయిచడం రాదు**

**ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఎదురుదాడి**



**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిముక్కు సూటి మనిషి అని.. గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల ఇబ్బంది పదుతున్నామని గుర్తు చేశారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలు,అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉందని అందుకు సిఎం అలా మాట్లాడి ఉంటారని అన్నారు. మీడియాతో మంత్రి చీట్‌చాట్ నిర్వహించారు. బీజేపీ వాళ్లు దిగి పోండి అంటున్నారు.. బీజేపీ కేంద్రంలో పాలన చేతకాకపోతే దిగమను. పెహల్గం వైఫల్యంకి దిగిపో అనాలా.. బీజేపీ ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా..? మోడీ విదేశాలకు పోతే.. లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఒకరిద్దరు బెదిరించినట్టు– మాట్లాడారు .. దానికి హర్ట్ అయ్యి ఉంటారన్నారు. హెలికాప్టర్ ప్రభుత్వం అద్దెకు తీసుకుందని.. మంత్రులు జిల్లాలు తిరిగితే... కార్ల కంటే హెలికాప్టర్ ఖర్చు తక్కువన్నారు. ఇప్పుడున్న హెలికాప్టర్ గత ప్రభుత్వం హయంలోనే అద్దెకు తీసుకున్నారని,వాళ్లు తిరగకుండా రెంట్ కట్టారని చెప్పారు... తాము వాడుతున్నట్లు– వెల్లడించారు. సీఎం ఆవేదనతో మాట్లాడటానికి గల కారణాన్ని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. ప్రజా సంక్షేమం కోసం ఆలోచించి సీఎం మాట్లాడారు. చిన్నాభిన్నం చేసిన ఆర్థిక విధానం చూసి ఆవేదనతో మాట్లాడారు. నేను ఇచ్చిన మాట ప్రకారం అన్ని పనులు చేయాలి ... డబ్బులు లేవనే ఆవేదన సీఎంలో ఉంది. బీఆర్ఎస్ వాళ్లకు పేగు బంధం ఉంటే... జీతాలే సరిగా వేయలేదు. వాళ్లకు ప్రేమ ఉన్నట్టా..? మేం రాగానే డీఏ ఇచ్చాం. వాళ్ళలాగా మేము వదిలేయలేదు. కార్పొరేషన్ పేరుతో తెచ్చిన అప్పులు కూడా ప్రభుత్వమే మిగతా 2లో



### మిస్ వరల్డ్ పోటీలకు

# హైదరాబాద్ సిద్ధం

**సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న నగరం**

**అందాల పోటీలు తెలంగాణకు గర్వమన్న జూపల్లి**

**తెలంగాణ సంప్రదాయం నచ్చిందన్న మిస్ ఇండియా నందినీ**

**హైదరాబాద్:** మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. పోటీల్లో పాల్గొనేందుకు అందాలభామలు భాగ్యనగరానికి చేరుకుంటున్నారు. వందకు పైగా దేశాల నుంచి వచ్చే సుందరీమణులకు స్వాగతం పలికేందుకు శంషాబాద్ విమానాశ్రయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో మిస్‌వరల్డ్ పోటీలపై హైటెక్ సిటీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, మిస్ వర్లడ్ సీఈవో జూలియా, మిస్ఇండియా మిగతా 2లో

# మేం శాంతినే కోరుకుంటున్నాం

**చర్చలు చేయాల్సి వస్తే ముందుకు వస్తాం**

**కాదనుకుంటే యుద్ధానికైనా సిద్ధమే**

**మరోమారు నోరు పారేసుకున్న బిలావల్**



**ఇస్లామాబాద్:** పహల్గాం దాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేస్తూ భారత్ నిర్ణయం తీసుకోవడంతో పాక్‌లో విమర్శ్వఎదురవుతున్నాయి. దీనిని తప్పించుకునేందుకు అక్కడి నేతలు రకరకాలగా వ్యాఖ్యలు చేస్తున్నారు. దీనిపై మొదట్లో నోరు పారేసుకున్న పాకిస్థాన్ విదేశాంగ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ఇప్పుడుమాట మార్చారు. గతంలో సింధూనదిలో నీరు పారకుంటే రక్తం పారుతుందంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ప్రతీకార చర్యలకు భారత్ సన్నద్ధమవుతున్న వేళ స్వరం మార్చిన ఆయన.. శాంతి చర్చలకు పాకిస్థాన్ సిద్ధంగానే ఉందని చెప్పాడు. అయితే, విధ్వంసం కావాలా? శాంతి కావాలో భారత్ నిర్ణయించుకోవాలంటూ మరోసారి విషం చిమ్మే ప్రయత్నమే చేశాడు. భారత్ శాంతి మార్గంలో వెళ్లాలని భావిస్తే.. పిడికిలి బిగించకుండా స్వేచ్ఛగా మిగతా 2లో



### పహల్గామ్ దాడి..

# మోడీకి ముందే తెలుసు

**కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సంచలన వ్యాఖ్యలు**

**ఖర్గే వ్యాఖ్యలపై మండపడ్డ బిజెపి నేతలు**

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి ఘటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. హహల్గాం ఉగ్రదాడి ఘటనకు మూడు రోజులకు ముందే ఇంటెలిజెన్స్ సమాచారం అందడటంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జమ్మూకశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారని అన్నారు. జార్ఖాండ్‌లోని రాంచీలో మంగళవారంనాడు జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ ఆరోపణలు చేశారు. ఇంటెలిజెన్స్ వైఫల్యం ఉంది. ప్రభుత్వం కూడా దీనిని అంగీకరించింది. ఇంటెలిజెన్స్ పటిష్టం చేసుకుంటామని వాళ్లే చెప్పారు. అయితే దాడికి మూడు రోజుల ముందే ప్రధానికి నిఘా సమాచారం అందినట్టు నాకు మిగతా 2లో

---


# ఓబులాపురం మైనింగ్ కేసులో తుదితీర్పు

**గాలి జనార్ధన్ రెడ్డి తదితరులకు ఏడేళ్ల జైలు**

**ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించిన కోర్టు**

**మాజీమంతరి సబితను నిర్దోషిగా ప్రకటించిన కోర్టు**

**హైదరాబాద్:** ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు తుది తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల పాటు సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనులశాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. గాలి జనార్దన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల పాటు జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే, దోషులకు రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఈ కేసులో అప్పటి గనులశాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది.ఈ కేసులో వీడీ రాజగోపాల్‌కు అదనంగా మరో నాలుగేళ్లు జైలు శిక్ష విధించింది. భూగర్భ గనుల శాఖ డైరెక్టర్‌గా ఉన్నందున అవినీతి నిరోధక చట్టం కింద ఆయనకు మిగతా 2లో



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై మాట్లాడిన తీరుతో రియల్ ఎస్టేట్ రంగంపై మరో దెబ్బ!

**యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి**

**అసమర్థ పాలనలో రాష్ట్ర ప్రజలను నిస్సహాయతకు గురి చేస్తున్నా వైనం!**

**గత ప్రభుత్వంలో భూములతో సిరిసంపదలు.. నేటి ప్రభుత్వంలో భూముల ధరలు చిన్నాభిన్నం.!**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడగానే హైడ్రా తో అక్రమ నిర్మాణాల పేరుతో కూల్చివేతలు చేపట్టి ఎఫ్ పి ఎల్, బఫర్ జోన్ లో ఉన్న ఇండ్లు ప్లాట్లు ఉన్న వారిని భయాందోళనకు గురి చేస్తూ తీసుకున్న నిర్ణయం రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు వారి ప్రకటన ల నిర్వాకంతో రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా దెబ్బ తినడం జరిగింది, మరోవైపు అభివృద్ధి ఆనవాళ్లు లేకపోవడం, ప్రజల్లో కొనుగోలు శక్తి పడిపోవడంతో ప్లాట్లు, సాగు భూములు కొనేవారు కరువయ్యారు. ప్లాట్ల విషయంలో అయితే.. అమ్మేందుకు పదుల సంఖ్యలో ఉంటుంటే కొనేటోళ్లు ఒకరిద్దరు కూడా ముందుకు రావడం లేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అప్పులపై పదేపదే ప్రకటనలతో కాస్త రియల్ ఎస్టేట్ రంగానికి కోలుకోవాలని దెబ్బ తగిలింది అన్నారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో భూముల ధరలు సిరులు కురిపించాయి. రియల్ ఎస్టేట్ వెంచర్లు పెద్దఎత్తున వెలిశాయి. ప్రజలు కూడా అదే స్థాయిలో ప్లాట్లు కొనుగోలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కొత్త వెంచర్లు కనపడడం లేదు. ఎవరైనా ఆపద ఉండి డబ్బు కోసం ప్లాట్లు అమ్ముకుందామన్నా కొనుగోలు చేసేందుకు ఎవరూ రావడం లేదు. కేసీఆర్ రైతు బంధు, పుష్కలంగా నీళ్లు, 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడంతో రైతులు పంటలు బాగా పండించారు. దాంతో అప్పటివరకూ రూ.వేలల్లో పలికిన భూముల ధరలు లక్షలకు చేరాయి. ప్రస్తుతం కొనుగోలు చేసేవారు లేక ధరలు అమాంతం పడిపోయాయి. అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటా విఫలమవుతున్నది. సాగు నీళ్లు లేవు. కరెంటు లేదు. రుణమాఫీ కాలేదు. రైతు భరోసా రాలేదు. ధాన్యానికి బోనస్ అందలేదు. ఇలా అన్నింటా రైతులు, ఇతర రంగాల వారు దెబ్బతిన్నారు. ప్రజా జీవనం ఉమ్మడి రాష్ట్రంలో మాదిరి అతలాకుతం అవుతున్నది. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో చేసిన అభివృద్ధి, తీసుకున్న నిర్ణయాలు, ఇచ్చిన సంక్షేమ ఫలాలతో ప్రజల చేతిలో డబ్బులు కనపడ్డాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో పాలనా వైఫల్యం, నిర్లక్ష్యం వెరసి మళ్లీ ఉమ్మడి రాష్ట్ర పరిస్థితులు దాపురించి ప్రజల్లో కొనుగోలు శక్తి పడిపోయింది. ప్రధానంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం కుప్పకూలింది. గతంలో నిత్యం వందకుపైగా డాక్యుమెంట్లు వచ్చిన రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో నేడు.. ఎవరైనా వస్తే బాగుండు అని ఎదురుచూసే పరిస్థితులు దాపురించాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారం మీద ఆధారపడి జీవనం సాగించిన వేలాది మంది ఏజెంట్లకు ఉపాధి కరువైంది. ఆయా కుటుంబాలు ఆర్థికంగా చిన్నాభిన్నమయ్యాయి అన్నారు



**యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు**
**సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**

## మొదటి పేజి తరువాయి

### కాంగ్రెస్ ఖేల్ ఖతం..దుకాణం బంద్

బండి సంజయ్ ధ్వజమెత్తారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్, మహిళలకు నెలనెలా రూ.2,500, తులం బంగారం వంటి హామీలు నేరవేర్చని ప్రభుత్వం, నిరుద్యోగులకు వాగ్దానం చేసిన రూ.4,000 భృతి కూడా ఇవ్వడం లేదన్నారు. అంతేకాదు, విద్యార్థులకు హామీగా చెప్పిన రూ.5 లక్షల భరోసా కార్డు ఇప్పుడు లేదన్నట్టే తేలిందని విమర్శించారు.సంవిధాన్ చూపిస్తూ రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ బండి సంజయ్, ఆయన వాటికి సమాధానం చెప్పక తప్పదన్నారు. రేపటి నుంచి కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను ప్రజల మధ్య నిలదీస్తామని హెచ్చరించారు. రాజీవ్ రహదారి నిర్మాణం, నాణ్యతపై వస్తున్న విమర్శలపై కూడా బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. ఈ రహదారిని కాంగ్రెస్ ప్రభుత్వం నాగుపాముల్లా వంకరటింకరగా నిర్మించిందని, కమిషన్లకు కక్కుర్తిపడి నాసిరకం పనులు చేయించిందని ఆరోపించారు. ఇకపై 2035 వరకు కాంట్రాక్టర్‌తో ఒప్పందం కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని గుర్తు చేశారు. ఈ సమస్యను పరిష్కరించి, 6 లేన్ జాతీయ రహదారిగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 2022లోనే ప్రతిపాదనలు చేసిన విషయాన్ని సంజయ్ స్పష్టం చేశారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ఆడుతోందని బండి సంజయ్ విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డకు కూడా కేంద్ర మంత్రి గడ్కరీ ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పినట్టు- గుర్తుచేశారు. లేఖల పేరుతో కేంద్రంపై బురద చల్లడాన్ని తీవ్రంగా ఖండించారు. సీఎం వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు, మంత్రులు కూడా స్పష్టత ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొనడం సిగ్గుచేటని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ప్రభుత్వ పెద్దగా ప్రజల్లో ధైర్యం నింపాల్సిందిపోయి అధైర్యాన్ని నూరిపోస్తూ రాష్ట్రం పరువు తీస్తున్నారని ధ్వజమెత్తారు. కరీంనగర్‌లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం నడపలేమనే స్థితిలో కాంగ్రెస్ ఉందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే అడ్డగోలు హామీలు ఇచ్చారని.. ఇప్పుడు ఆరు గ్యారంటీలు అమలు చేయలేమని చేతులెత్తేశారని విమర్శించారు. కేంద్రమంత్రులు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని సీఎం చెప్పడం పచ్చి అబద్ధమన్నారు. ఎన్నికల్లో హామీలిచ్చిన రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ఇప్పుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

# ఓబులాపురం మైనింగ్ కేసులో తుదితీర్పు

మొదటి పేజీ తరువాయి

అదనపు శిక్షను ఖరారు చేసింది. ప్రభుత్వ అధికారిగా ఉంటూ అక్రమాలకు పాల్పడినందున మొత్తంగా 11 ఏళ్ల పాటు అతడికి జైలు శిక్ష పడింది. ఈ కేసులో ఏ2గా ఉన్న కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డికి ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. గాలి జనార్దన్ రెడ్డితో సహా నలుగురికి ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. ప్రస్తుతం గాలి జనార్దన్ రెడ్డి కర్ణాటకలోని గంగావతి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఓబులాపురం మైనింగ్ కేసులో ఆయనకు ఏడేళ్ల జైలు శిక్ష ఖరారు కావడంతో ఆయనపై అనర్హత వేటు పడే అవకాశం ఉంది. 'కల్యాణ రాజ్య ప్రగతి పక్ష' అనే పొలిటికల్ పార్టీని స్థాపించి 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో గాలి జనార్దన్ రెడ్డి గంగావతి నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత మళ్లీ బీజేపీలో చేరిపోయారు. అయితే.. సీబీఐ కోర్టు వెలువరించిన తీర్పును ఉన్నత న్యాయస్థానాల్లో సవాల్ చేసే అవకాశం కూడా ఉంది. ఇకపోతే ఓఎంసీ కేసులో గాలి జనార్దన్ రెడ్డి ఇప్పటికే కొంత కాలం జైలు జీవితం గడిపిన సంగతి తెలిసిందే. ఓబులాపురం మైనింగ్ కేసులో విచారణ దాదాపు 13 ఏళ్లకు పైగానే సాగింది. 3,,400 డాక్యుమెంట్లను పరిశీలించి, 219 మంది సాక్ష్యులను విచారించి.. కర్ణాటక ఫారెస్ట్ ల్యాండ్స్‌లో గాలి బ్రదర్స్ మైనింగ్ తవ్వకాల వల్ల 884.13 కోట్ల రూపాయలను రాష్ట్రం నష్టపోయిందనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి సీబీఐ కోర్టు తుది తీర్పు వెల్లడించడం గమనార్హం. 2007 జూన్ 18న ఓఎంసీకి లీజులు కేటాయిస్తూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్దేశపూర్వకంగానే 'క్యాప్టివ్' అనే పదాన్ని తొలగించారని, తద్వారా అక్రమాలు



జరిగాయన్న ఆరోపణలపై 2009లో డిసెంబర్ 7న తొలిసారి సీబీఐ కేసు నమోదు చేసింది. ఆ తర్వాత తెలంగాణ హైకోర్టులో స్టే రావడం, మళ్లీ డివిజన్ బెంచ్ స్టే ఎత్తివేయడం.. ఇలా పలు రకాల పిటిషన్లు వేయడంతో దాదాపు 15 ఏళ్ల పాటు విచారణ కొనసాగింది. ఐదేళ్లు దర్యాప్తునకే సమయం పట్టింది. 2009 నుంచి 2014 వరకు సీబీఐ నాలుగు ఛార్జిషీట్‌లను దాఖలు చేసింది. ఓఎంసీ వ్యవహారంలో 2011లో ఛార్జిషీట్‌ను తొలిసారి వేయగా.. 2014లో తుది ఛార్జిషీట్ తర్వాత సుదీర్ఘంగా విచారణ జరిగింది. 219 మంది సాక్షులను విచారించింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా పలు సాక్ష్యాలు, ఆధారాలను సీబీఐ సేకరించింది. అనంతపురంలోని ఓబుళాపురంలో గనుల కేటాయింపు, తవ్వకాలకు సంబంధించి అత్యాధునిక పరికరాలతో సీబీఐ ఆధారాలు సేకరించింది. అక్రమంగా తవ్వకాలు, రవాణా, ఎగుమతులు, విక్రయాల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగినట్లు- సీబీఐ గుర్తించింది. ఏపీ, కర్ణాటక సరిహద్దుల్లో పెద్ద ఎత్తున తవ్వకాలు చేపట్టినట్లు అధికారులు గుర్తించారు. దీనిపై పూర్తి ఆధారాలు, సాక్ష్యాల సేకరణతో 2014లో తుది ఛార్జిషీట్ దాఖలైంది. విదేశాలకు అక్రమంగా దాదాపు 60 లక్షల మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజాన్ని ఎగుమతి చేశారని, అక్రమ బినామీ లావాదేవీలు జరిగినట్లు- గుర్తించామని సీబీఐ ఛార్జిషీట్‌లో పేర్కొంది. ఈ కేసు విచారణలో మొత్తంగా 3337 డాక్యుమెంట్లను పరిశీలించారు. ప్రభుత్వం కేటాయించిన 68 హెక్టార్లలో కాకుండా పెద్ద ఎత్తున మైనింగ్ చేపట్టినట్లు సీబీఐ గుర్తించింది. ఈ కేసులో విచారణ దశలోనే ఏ5 లింగారెడ్డి మృతి చెందగా.. ఏ6 శ్రీలక్ష్మిని 2022లో ఈ కేసు నుంచి తెలంగాణ హైకోర్టు డిశ్చార్జి చేసింది. మొత్తంగా ఈ కేసునుంచి మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఊరట దక్కడంతో ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కు సూటి మనిషి

మొదటి పేజీ తరువాయి

కడుతుంది. కేటీఆర్.. ప్రభుత్వం చేసిన అప్పుల గురించే మాట్లాడుతున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు, అందాల పోటీలపై మంత్రి శ్రీధర్ బాబు చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చలకు దారితీస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన విషయాలను ఉన్నది ఉన్నట్టుగా చెప్తారని, అందువల్ల ఆయనపై అనవసరమైన ఆరోపణలు చేయడం సరైంది కాదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక తప్పిదాలను సరిచేస్తున్నామని సీఎం చెప్పడం, రాష్ట్రానికి అవసరమైన మార్పులు తీసుకురావడంలో ఆయన తీవ్రంగా కృషి చేస్తున్నారని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వంపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు చేస్తూ, ఈ పార్టీకి పాలించే అర్హత ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఏ వ్యవస్థను కూడా హ్యాండిల్ చేయని బీజేపీకి పాలించే అర్హత ఎక్కడిదన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాల్సి వస్తుందని బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచారని గుర్తు చేశారు. మాకు ప్రభుత్వాన్ని నడిపే సత్తా ఉందో లేదో ప్రజలకి తెలుసని ఆయన అన్నారు. ఇది, ప్రభుత్వానికి ఉన్న బాధ్యతలను, ఉద్యోగుల సంక్షేమాన్ని గుర్తు చేస్తుందన్నారు. అందాల పోటీల గురించి మాట్లాడుతూ ఇవి అందానికి సంబంధించినవి కాదన్నారు. వ్యక్తిత్వానికి సంబంధించినవని మంత్రి చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు పేరుతెచ్చే అందాల పోటీలను గౌరవంగా భావించడం, రాష్ట్రానికి ఉన్న ప్రత్యేకతను ప్రదర్శించడంలో సహాయపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.కవిత మాట్లాడిన అంశాలపై కూడా మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ, ఆమె బీఆర్ఎస్ స్ట్రాటజీ ప్రకారమే మాట్లాడుతుందన్నారు. బీఆర్ఎస్ నేతలెప్పుడూ మాకు ప్రత్యర్థులేనని, కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం చేయడం లేదంటే ఎవరైనా నమ్ముతారా అని ప్రశ్నించారు. దీంతోపాటు- స్మితా సబర్వాల్ పై మాకు ఎలాంటి కక్ష్య లేదన్నారు. మాకు అయినా, అధికారులకు అయినా కొన్ని నిబంధనలు ఉంటాయన్నారు. అందాల పోటీల ఖర్చుకు, ఉద్యోగస్థుల సమస్యకు ఏంటి సంబంధమని ప్రశ్నించారు. తెలంగాణ గురించి అనేక మందికి తెలియజేయాలనేదే సీఎం ఉద్దేశమని, ఈ క్రమంలో అందా పోటీల గురించి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రాష్ట్రాన్ని దివాళా తీయించింది కేసీఆర్ అని.. దాని నుంచి బయట పడేసే పని మేము చేస్తున్నామని శ్రీధర్ బాబు అన్నారు. సెక్రటేరియట్ హోం ఐతే.. వాళ్ళు ఉండేది ఫార్మ్ హౌసా..? ఉద్యోగస్తులు మా సోదరులు.. మా మిత్రులే. ఆలస్యం అయినా.. అన్ని సమస్యలు పరిష్కారం చేస్తాం. తెలంగాణలోనే కాదు..దేశ వ్యాప్తంగా ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. అయినా.. వనరులు పెంచి.. నిధులు తెచ్చే పనిలో ఉన్నాం. లక్ష కోట్లు తెచ్చి కాళేశ్వరంలోనే పెట్టారు కేసీఆర్. అప్పులు.. చెప్పకపోతే ప్రజలకు తెలియాలి కదా.మేము యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆలోచనతో ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మవోయిస్టుల ఎన్‌కౌంటర్లపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. మావోయిస్టులతో మా కుటుంబానికి అన్యాయం జరిగింది. కానీ ఇంకో కుటుంబానికి అన్యాయం జరగొద్దనేది మా ఆలోచన. శాంతి చర్చలు కోరడం తప్పు కాదు. మా ప్రభుత్వమే గతంలో మావోయిస్టుల తో చర్చ చేసిందని గుర్తు చేశారు.

**సిఎం వ్యాఖ్యల్లో నిజాయితీ ఉంది**

తెలంగాణ ఆర్థిక పరిస్థితిని నిజాయితీగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు. ఈటల హాఫ్ బిజెపి.. హాఫ్ బిఆర్ఎస్ అని దయాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్ చేసిన అప్పులకు నెలకు రూ.7 వేల కోట్లు- కట్టాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. తెలంగాణను దోచుకున్న దొంగలు బిఆర్ఎస్ నాయకులని, ఉద్యమం చేస్తున్నట్లు నటించి పార్టీ నిర్మించుకున్నారని అన్నారు. కెసిఆర్ గుణం ఇంకా మారలేదని విమర్శించారు. కెటిఆర్ కాలు విరిగినా ఆయనే ప్రెస్ మీట్ పెట్టాలా? అని అద్దంకి ప్రశ్నించారు. కెటిఆర్ ను పైకి తేవడానికి పద్ధతి ప్రకారం కెసిఆర్ ప్లాన్ చేస్తున్నారని, బిఆర్ఎస్ రజతోత్సవ సభలో హరీష్ రావు ఫొటో కూడా లేదని ఎద్దేవా చేశారు. హరీష్ రావును కరివేపాకులా పక్కన పెట్టారని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు.

## మొదటి పేజి తరువాయి

### దివాళా తీసింది తెలంగాణ కాదు..కాంగ్రెస్

కాదు.. కాంగ్రెస్ దివాళ తీసిందని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి తాను సిఎం అని మర్చిపోయి మాట్లాడుతున్నారని ఈటల విమర్శించారు. నెలకు దాదాపు రూ.20 వేల కోట్ల ఆదాయం వస్తుంటే.. దివాళ తీసిందని ఎలా అంటారని మండిపడ్డారు. తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదని.. ఇప్పటికీ దేశంలోనే తెలంగాణ ధనిక రాష్ట్రమని ఆయన అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదని కాంగ్రెస్ నాయకులు దోచుకుంటు-న్నారని ఆరోపించారు. హామీలు ఇచ్చినప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెల్వదా? అంటూ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ, సోనియా గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు శనిలా దాపురించిందని విమర్శించారు. కాగా, ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు సిద్ధమవుతున్న క్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ దివాళా తీసిందని.. బయట ఒక్క రూపాయి అప్పు పుట్టడం లేదన్నారు. తెలంగాణ ప్రతినిధులను దొంగలు చూసినట్లు- చూస్తున్నారని.. తనను కోసినా ఒక్క రూపాయి కూడా ఎక్కువ రాదన్నారు. వచ్చే ఆధాయం మొత్తం ఉద్యోగుల జీతాలు, సంక్షేమ పథకాలు, పించన్లకే సరిపోతుందని తేల్చి చెప్పారు. అయితే, సిఎం మాటలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆయన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. హైదరాబాద్: తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదని.. నాయకులు వెనుకబడేసిన ప్రాంతమని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ (ఊశషశశె శిశన) అన్నారు. స్వాతంత్యానికి పూర్వమే ఈ ప్రాంతంలో రైల్వే, విద్యుత్, -టె-లిఫోన్ సౌకర్యాలు ఉన్నాయని చెప్పారు. ఒక వ్యక్తిని, ఒక పార్టీని దోషిగా నిలబెట్టేందుకు తెలంగాణను దివాలా రాష్ట్రంగా చూపొద్దన్నారు. సోమవారం ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల నేపథ్యంలో ఈటల ఈ విధంగా స్పందించారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'తెలంగాణ దివాలా తీసిన రాష్ట్రమని సీఎం రేవంత్ పేర్కొనడం సరికాదు. ధాన్యం దిగుబడి, జీఎస్‌డీపీ, వృద్ధిరేటు-, అత్యధిక బడ్జెట్‌స్థాయి వంటి అంశాల్లో అగ్రస్థానంలో ఉంది. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని సీఎం ధ్వంసం చేస్తున్నారు. కొత్త రాష్ట్రమే అయినా తడబాటు- లేకుండా గొప్పగా పురోగమిస్తున్నామని గతంలోనే చెప్పాను. 2014లోనే తెలంగాణ సొంత పన్నుల ఆదాయం రూ.29వేల కోట్లు-. ఏటా రూ.5వేల కోట్ల నుంచి రూ.10వేల కోట్ల ఆదాయం పెరిగేది. 2023-24లో రూ.1.19లక్షల కోట్ల ఆదాయం రాష్ట్రానికి వచ్చింది. పన్నేతర ఆదాయం కూడా 2014లోనే రూ.6వేల కోట్లు-.. 2023-24లో రూ.20వేల కోట్లు- ఉంది. కేంద్రం పంపిణీ చేసే పన్నుల ఆదాయం కూడా క్రమంగా పెరుగుతోందని ఈటల రాజేందర్ వివరించారు.

### మేం శాంతినే కోరుకుంటున్నాం

రానివ్వండి. కల్పితాలు కాకుండా వాస్తవాలతో రానివ్వండి. పొరుగువారిగా వారితో కూర్చొని నిజాలు మాట్లాడుదాం. అలా కాదనుకుంటే.. పాక్ ప్రజలను మోకరిల్లేలా చేయలేరని విషయాన్ని వారు గుర్తుంచుకోవాలని బీరాలు పలికారు. పోరాటం చేసేందుకు పాక్ ప్రజలు సిద్ధమే. యుద్ధంపై ఇష్టంతో కాదు, స్వేచ్ఛపై ప్రేమతో మాత్రమేనని బిలావల్ భుట్టో పేర్కొన్నాడు. ఉగ్రవాద సంస్థలకు మద్దతు, ఆర్థిక సాయం పాక్ అందించిందని పాకిస్థాన్ రక్షణశాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలతో భుట్టో ఇటీవల ఏకీభవించాడు. ఉగ్రవాద సంస్థలతో పాకిస్థాన్‌కు సంబంధాలు నిజమేనని అంగీకరించాడు. అయితే, అది ముగిసిన అధ్యాయమని.. అది తమ చరిత్రలో ఒక దురదృష్ట భాగమంటూ పేర్కొన్నాడు. ఉగ్రవాదానికి పాక్ బాధిత దేశమని, దాన్ని ఎన్నడూ ప్రోత్సహించలేదన్నాడు. మరోవైపు భారత్‌కు వ్యతిరేకంగా భద్రతా మండలిలో తీర్మానం చేయించాలన్న పాక్ యత్నాలు మరోసారి బెడిసికొట్టాయి. ఫలితంగా దాయాదికే సభ్య దేశాల నుంచి కఠిన ప్రశ్నలు ఎదురయ్యాయి. ఉగ్రదాడికి పాల్పడిన వారు జవాబుదారీగా ఉండాలని తేల్చిచెప్పాయి. పహల్గాం దాడిలో లష్కరే తోయిబా పాత్రను ప్రశ్నించాయి. అంతేకాదు.. మతం ఆధారంగా అమాయకులను చంపడంపై ఆందోళన వ్యక్తంచేశాయి. భారత్‌తో ద్వైపాక్షిక చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించు కోవాలని పాకిస్థాన్‌కు చాలా దేశాలు ఇప్పటికే సలహా ఇచ్చాయి. అయితే వేటినీ ఖాతరు చేయకుండా యుద్ధ ప్రేలాపనలు పేలుతున్నారు.

### పహల్గామ్ దాడి.. మోడీకి ముందే తెలుసు

తెలిసింది. దాంతోనే ఆయన జమ్మూకశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారు. ఈ విషయాన్ని వార్తా పత్రికల్లో కూడా చూశాను. దీనిపై ప్రధాని సమాధానం చెప్పాలని అన్నారు. ఏదేమైనా పహల్గాం దాడికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌పై ఎటువంటి చర్య తీసుకున్నా ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతుగా నిలుస్తుందని అన్నారు. రాంచీ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ మాటలు మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడికి సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన విమర్శలపై భాజపా తీవ్రంగా స్పందించింది. భద్రతా బలగాల స్థయిర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తంచేసింది. కాంగ్రెస్ చేసిన ఈ ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని భాజపా అధికార ప్రతినిధి తుహిన్ సిన్హా మీడియాతో అన్నారు. ఉగ్రవాదంపై పోరు నిర్ణయాత్మక దశకు చేరుకున్న సమయంలో ప్రధాని మోదీ, కేందప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని మరో నేత ప్రశ్నించారు. పాకిస్థాన్‌పై దాడి విషయంలో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా మేం మద్దతు ఇస్తామని చెప్తూనే.. మరోవైపు దేశాన్ని బలహీన పరిచే ప్రయత్నం చేస్తున్నారు. పహల్గాం ఘటన విషయంలో ప్రధానిపై విమర్శలు చేయడం దురదృష్టకరమని భాజపా సీనియర్ నేత రవిశంకర్ మండిపడ్డారు. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన తర్వాత పాక్ నడ్డివిరిచేలా భారత ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దీనిపై విమర్శలు చేయడంపై కాంగ్రెస్ తీరును బిజెపి ఎండగట్టింది

### మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ సిద్ధం

వరల్డ్ నందిని గుప్తా, పటేల్ రమేశ్ రెడ్డి, జయేశ్ రంజన్, సోనూసూద్ తదితరులు పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలు జరగడం రాష్ట్రానికి గర్వకారణమని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ పోటీల కోసం వస్తున్న ప్రతి ఒక్కరికీ గొప్ప అనుభూతిని పంచేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మిస్ వరల్డ్ గ్లోబల్ యూనిట్‌కి వేదిక అన్న ఆయన.. మన రాష్ట్ర సంప్రదాయం, పర్యాటక ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటేందుకు ఇదో చక్కని అవకాశమన్నారు. పర్యాటకశాఖ కార్యదర్శి జయేశ్ రంజన్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆహారం, సంస్కృతి, పర్యాటకాన్ని ప్రపంచానికి చాటేందుకు ఈ పోటీలు దోహదం చేయనున్నాయన్నారు. విదేశీ పర్యాటకులను ఆకట్టుకొనేందుకు ఇదో మంచి అవకాశం. అందరం కలిసి ఈ పోటీలను విజయవంతం చేయాలి. వీవీఐపీల కోసమే అందాల పోటీలు అనే అభిప్రాయం లేకుండా సామాన్యులు సైతం హాజరయ్యేందుకు అవకాశం కల్పిస్తున్నాం. ఈ పోటీలను తిలకించాలనే ఆసక్తి ఉన్నవారు పర్యాటక శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని జయేశ్ రంజన్ సూచించారు.

## రాయికల్ మున్సిపల్ బీజేపీ పట్టణ అధ్యక్షులుగా కుర్మ మల్లారెడ్డి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 6

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు, కిసాన్ మోర్చ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుర్మా మల్లారెడ్డి ని రాయికల్ మున్సిపల్ బీజేపీ పట్టణ అధ్యక్షులుగా నియమించినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాగా కుర్మా మల్లారెడ్డి బీజేపీ క్రియ శీల సభ్యులు గా కొనసాగుతూ మొదట ఎబివిపి, ఆర్.ఎస్.ఎస్, కిసాన్ మోర్చ విభాగాలలో చురుకుగా పాల్గొని రాష్ట్ర కిసాన్ మోర్చ సభ్యులు గా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు. రైతు సంఘాల పక్షాన ఉద్యమాల్లో పాల్గొని, హిందూ ధార్మిక సామాజిక కార్యక్రమాలలో సైతం చురుకుగా పాల్గొని పార్టీ నాయకులతో సమన్వయం తో పనిచేస్తూ, పార్టీ బలోపేతం కోసం కృషి చేయడంతో పట్టణ అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులుగా నియమకం అయిన మల్లారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పట్టణ అధ్యక్షులుగా నియమించిన జిల్లా అధ్యక్షుడు యాదగిరిబాబు, మాజీ అధ్యక్షులు మొరపల్లి సత్యనారాయన రావు, ఎంపీ ధర్మపురి అరవింద్, నియోజక వర్గ ఇంచార్జీ భోగ శ్రావణి కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పట్టణ మాజీ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి, సీనియర్ నాయకులు, యువ మోర్చ,కిసాన్ మోర్చ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అభివృద్ధికి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తానని అన్నారు. కాగా పట్టణ అధ్యక్షులుగా నియమకం అయిన మల్లారెడ్డిని పలువురు నాయకులు అభినందించారు.



## పంట నష్టం పరిహారం అందజేయాలి.

### రైతుల ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలి..

### భారతీయ కిసాన్ సంఘ్..

వార్త మిర్రర్ జగిత్యాల నియోజకవర్గం ప్రతినిధి మే 6

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందజేయాలని, అలాగే రైతులు ఎదుర్కొంటున్న వరి ధాన్యం కొనుగోలు బస్తాల తరలింపు వెను వెంటనే తరలించి పూర్తి చేయాలని కోరుతూ జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్, ఏవో నీ కలిసి కోరడం జరిగింది. జిల్లాలో ఇటీవల నష్టపోయిన వరి ఎకరాకి నలభై వేలు, మామిడి కి యాభై వేలు, నువ్వులకు ఇరవై వేలు, సజ్జలకు ఇరవై వేలు అందజేయాలని ఈ సందర్భంగా కోరారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చేపూరి భాస్కర్, సంఘటన మంత్రి మాదిరెడ్డి రాజారెడ్డి, రాగుల లింగారెడ్డి, కాసిడి లక్ష్మారెడ్డి, భారతీయ కిసాన్ సంఘ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారం భూమారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇప్ప రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నోముల నరసింహా రెడ్డి, ముద్దం గంగారెడ్డి, బుస మల్లేష్, గడ్డం విజయ్ కుమార్, చంద్రశేఖర్, ప్రభాకర్, రవీందర్, అనిల్, ఆకుల గంగారెడ్డి, చల్ల సురేందర్, మల్లికార్జున్, మహిత్ కుమార్, కట్ట రవిరాజలింగం, తదితరులు పాల్గొన్నారు.



### కీర్తిశేషులు జయంత్ కుమార్ చేసిన సేవలు ఎనలేనివి సంతాప సభలో జయంత్ కుమార్ చిత్రపటానికి నివాళులు అర్పించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

ఎల్బీనగర్, 6 మే :బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కీ.శే. జి.జయంతి కుమార్ సంతాప సభ కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జయంత్ కుమార్ చిత్రపటానికి పువ్వులు వేసి నివాళులు అర్పించారు. అనం తరం మాట్లాడుతూ జయంత్ ఒక గొప్ప వ్యక్తి అని ఆయన మరణం చాలా బాధాకం మైన విషయమని ఆయన మన మధ్యన లేకపోవడం విచారకరం అని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ మల్లేశం,వైస్ ప్రెసిడెంట్ భాస్కర్, జాయింట్ సెక్రెటరీ యాదగిరి రెడ్డి, కోశాధికారి జయరామ శర్మ, కోఆర్డినేటర్ సెక్రెటరీ డాక్టర్ ఎస్. రాజగోపాల్, పార్టీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, సురేష్ కుమార్ మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనివాస కాలనీలో వీధి కుక్కలు వీరంగం సృష్టిస్తున్నాయి

### రెచ్చిపోతున్న శునకాలు

### నియంత్రణ చర్యలు చేపట్టని అధికారులు

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

హయత్ నగర్ శ్రీనివాస కాలనీలో వీధికుక్కలు వీరంగం సృష్టిస్తున్నాయి. కనబడ్డ వారిపై దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయి. హయత్ నగర్ లో నిత్యం ఎక్కడో ఒకచోట శునకాలు స్వైరం విహారం చేస్తుండడం కలవరపాటుకు గురి చేస్తున్నది. పిల్లలని స్కూల్ కి పంపాలన్నా భయం.! సాయంకాలం పిల్లలు ఆడుకోవాలని భయం.! మార్నింగ్ వాక్ చేయాలన్నా భయం.! టూ వీలర్ పై వెళ్తున్న భయమే.! ఇలా ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి శ్రీనివాస కాలనీ కమిటీ సభ్యులు పలుమార్లు జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసిన వస్తున్నారు ఒకటి రెండు కుక్కలను పట్టి వెళ్తున్నారు. 20 నుంచి 25 కుక్కలు తిరుగుతున్న యంత్రాంగం పట్టనట్టు వ్యవహరిస్తుండడం విమర్శలకు తావిస్తున్నది. వీధి కుక్కల నుంచి కాలనీ ని విముక్తి చేయాలని శ్రీనివాస కాలనీ ప్రజలు కోరుకుంటున్నారు

# స్వార్థం వీడితేనే సమాజంలో గుర్తింపు.

### హెూం గార్డ్ రామచంద్రం ను ఘనంగా సన్మానించిన ప్రెస్ క్లబ్(జేఏసీ) సభ్యులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 6

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన ధ్యావనపల్లి రామచంద్రం గత 34 సంవత్సరాలుగా రాయికల్ పోలిష్ స్టేషన్ లో హెూం గార్డ్ గా విధులు నిర్వహించి, ఇటీవల పదవి విరమణ పొందారు. కాగా ఆయన మండల ప్రజలకు, పోలిసు శాఖకు, పాత్రికేయులకు మధ్య సమన్వయ కర్తగా పనిచేసి అందించిన సేవలను గుర్తించి రాయికల్ ప్రెస్ క్లబ్ కార్యాలయం లో ప్రెస్ క్లబ్ (జేఏసీ)సభ్యులు రామచంద్రం ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వాసరి రవి మాట్లాడుతూ హెూం గార్డ్ రామచంద్రం పోలీస్ శాఖ లో నిస్వార్థంగా, నిబద్ధతతో పనిచేసి మండల ప్రజల మన్ననలు పొందారు అని అన్నారు. ప్రతి ఒక్కరూ స్వార్థం వీడితే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు. సమాజ హితం కోరే రామచంద్రం రానున్న రోజుల్లో సైతం ప్రజాసేవకు అంకితం అవ్వాలని కోరారు. అనంతరంప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్ మాట్లాడుతూ రామచంద్రం వృత్తి పట్ల నిబద్ధత తో పని చేయడం వల్ల మంచి గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. సీనియర్ పాత్రికేయులు ఎండి ముజాఫర్, రసూల్ లు మాట్లాడుతూ రామచంద్రం ఏళ్ల తరబడి చాలీచాలని వేతనంతో వృత్తి పట్ల క్రమశిక్షణతో, ప్రజల పట్ల, పాత్రికేయ రంగం



పట్ల గౌరవం గా సంబంధాలు కొనసాగించడం వల్ల సమాజంలో మంచి గుర్తింపు సాధించారని అన్నారు. అనంతరం రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ సభ్యులు హెూంగార్డు రామచంద్రంను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు సింగిడి శంకర్, నాగమల్ల శ్రీకర్, సింగనీ శ్యాం సుందర్, గంగాదరి సురేష్, వాసం లింబాద్రి, ఎద్దండి ముత్యపు రాజు రెడ్డి, పాత్రికేయులు ఇమ్మడి విజయ్, వై.కిరణ్ రావు, మాణిక్యం గంగాధర్, తిరుమల శంకర్, మహేష్, రాజేష్, కళ్యాణ్, సంజీవ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సఖి కేంద్రం పనితీరు పరిశీలించిన రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఉమాదేవి

మిర్యాలగూడ , మే 6:- (వార్త మిర్రర్) నల్లగొండ జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రం పనితీరును, రికార్డులను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఉమాదేవి మంగళవారం పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రంను సందర్శించిన అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సఖి కేంద్రంలో అందించే సేవలను తెలుసుకొని సఖీలో విచారణలో ఉన్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నామన్నారు. సఖి అందిస్తున్న ఐదు సేవల గురించి కూడా వివరంగా రికార్డులు పరిశీలించారు .సఖిలో ఉన్న బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం కల్పించారు. సఖి కేంద్ర నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సఖి కేంద్రంకి కావలసిన సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తామని హామీ ఇచ్చారు. సఖిలో పనిచేస్తున్న సిబ్బంది హెూం గార్డ్ సర్వీసెస్, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ సర్వీసెస్ వరకు పూర్తిగా ప్రతి ఒక్కరికి ఇది నిర్వహణ గురించి అవగాహన కల్పించారు. ఏ విధంగా సేవలు అందించాలనే విషయాలను వివరించారు . ప్రతి ఒక్క బాధితుల పట్ల మానవత్వ దృక్పథంతోటి వాళ్ళ సమస్యని వాళ్లు పరిష్కరించుకునేలా వాళ్ళని మానసికంగా సిద్ధం చేయాలన్నారు. సమస్యలు సామరస్యంగా పరిష్కరించే విధంగా కౌన్సెలింగ్ సేవలు అందుబాటులో ఉండాలని సూచించారు. బాధితులకి ధైర్యం కల్పిస్తూ వారీ సమస్యలను పరిష్కరిస్తూ తోడ్పాటును అందించాలన్నారు . అదేవిదంగా మహిళ కమిషన్ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటుంది ఏ రకమైన సహాయ సహకారాలు కావాలన్నా మహిళలకు సేవలు అందించడం కోసం సిద్ధమన్నారు. మహిళా కమిషన్ సహాయాన్ని కూడా తీసుకొని జిల్లా



అధికారులు ఇంకా మెరుగ్గా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి కృష్ణవేణి మాట్లాడుతూ మహిళా కమిషన్ సభ్యులు ఉమాదేవి సూచించిన సలహాలు సూచనలు అన్ని తప్పక పాటిస్తామని మహిళలకు మెరుగైన సేవలు సఖి ద్వారా అందిస్తున్నాము. ఇంకా 24 గంటలు వారికి కావలసిన సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నాము, ఉంటామన్నారు. కార్యక్రమంలో సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ వరుణ శ్రీదేవీ కౌన్సేలర్ సునీత లీగల్ కౌన్సేలర్ గీతా కౌన్సిలర్ నాగమణి సఖి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో నాలుగు గేదెలు మృతి

### చందయ్య పల్లిలో మిన్నంటిన రైతుల రోదనలు

### బాధిత రైతులను ఆదుకోవాలని మండల ప్రజల విజ్ఞప్తి

వార్త మిర్రర్ జగిత్యాల నియోజకవర్గం ప్రతినిధి మే 6

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చందయ్య పల్లిలో మంగళ వారం ఉదయం నాలుగు గేదెలు (బర్రెలు) విద్యుత్ షాక్ తో మృత్యు వాత పడ్డాయి. గేదెలను మంగళ వారం ఉదయం మేత కోసం మందకు తోల్క పోంగా చిన్నాపూర్ శివారులోని ఎనగంటి మల్లేశం పొలం వద్ద తెగి పడిన విద్యుత్ తీగలతో కరెంటు షాక్ తగిలి నాలుగు గేదెలు అక్కడి కక్కడే మృతి చెందాయి. బియ్యాల చంద్రయ్య, చల్ల భూమక్క, గాదె లచ్చయ్య, చల్ల లచ్చయ్య అనే నలుగురు రైతులకు చెందిన నాలుగు గేదెలు ఒకేసారి - ఒకేచోట కరంట్ షాక్ తగిలి పంట పొలాలలో మృతి చెందడం పట్ల ఆ రైతుల రోదనలు మిన్నంటాయి. వెటర్నరీ డాక్టర్ తిరుపతి గౌడ్, విద్యుత్ శాఖ జూనియర్ లైన్ మెన్ గిరి, చిన్నాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సిద్ధం సతీష్, జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారాం, బాధిత రైతులు, కారోబార్ శేఖర్, తదితరులు సందర్శించారు. పశు వైద్యాధికారి పంచనామ నిర్వహించారు.



ఈ రైతులను ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని తోటి రైతులు, బుగ్గారం మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా విద్యుత్ శాఖ అధికారులు తగు భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

### నూతన చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు అభినందించి

### పెండింగ్ ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరిన బీసీ నేత లింగంగౌడ్



మిర్యాలగూడ మే 6:-( వార్త మిర్రర్ సచివాలయంలో నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావును మంగళవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలిసి శు భాకాంక్షలు తెలిపినట్లు మిర్యాలగూడకు చెందిన బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఫీజు బకాయిలన్ని విడుదల చేయాలని వినతిపత్రం సమర్పించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం తో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అంతేకాకుండా రాష్ట్రంలోనీ కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మా గాంధీ, శాతవాహన యూనివర్సిటీలలో కళాశాల యాజమాన్యాలు పరీక్షలను బహిష్కరించారని సకాలంలో పరీక్షలు జరగకపోతే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ నిధులన్నింటినీ విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని లింగంగౌడ్ కోరారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు

### మినీ అంగన్వాడి టీచర్లకు పదోన్నతి కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన సంఘ నాయకులు



మిర్యాలగూడ మే6:-( వార్త మిర్రర్) రాష్ట్ర ప్రభుత్వం మినీ అంగన్వాడి టీచర్లకు అంగన్వాడి టీచర్లుగా పదోన్నతి కల్పించడం పట్ల అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)అధ్యక్షులు బొందు పార్వతి హర్షం ప్రకటించారు. మంగళవారం వారు విలేఖరులతో మాట్లా డుతూ తమ యూనియన్ గత కొన్నాళ్లుగా చేసిన పోరాట ఫలితమని ఆమె అన్నారు. మినీ అంగన్వాడి టీచర్లు గత కొన్నాళ్లుగా రూ.7,800లు చాలిచాలని వేతనాలతో 3, 989 మంది అంగన్వాడి టీచర్స్ పని చేశారని ప్రస్తుతం ప్రభుత్వం అంగన్వాడి టీచర్స్ కు సమానంగా పదోన్నతి పొందిన వారికి రూ,13,650లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమన్నారు. అదేవిధంగా అర్హులైన టీచర్లకు కూడా సూపర్ వైజర్లుగా పదోన్నతి కల్పించాలని కోరారు. కార్యదర్శి ఇంద్రపల్లి సైదమ్మ, జిల్లా కమిటీ సభ్యులు ప్రమీల స్వరాజ్యం, సైదమ్మ, అరుణ, రషిద, విజయలక్ష్మి, విజయ, రాధాబాయి ఉన్నారు.



### శ్రమశక్తి అవార్డు గ్రహీత నాగయ్యను అభినందించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ మే 6:-( వార్త మిర్రర్) మే డే సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేత శ్రమశక్తి అవార్డు అందుకున్న కుక్కడం గ్రామానికి చెందిన నూకపంగ నాగయ్యను స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ నాగయ్యకు శాలువా కప్పి అభినందించారు ముమ్మందు కార్మికులకు యాజమాన్యాలకు వారధిగా నిలుస్తూ కార్మికుల పక్షాన పోరాటం చేయమని నాగయ్యకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తెలిపారు. అవార్డు నాకు దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని నాగయ్య తెలిపారు. కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడు సామా వెంకన్న, ఎన్ఎస్పి యూనియన్ నాయకులు పరిక వెంకటేశ్వర్లు, డాక్టర్ రాములు, ఆంజనేయులు, మిర్యాలగూడ నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు ఒంటెపాక విక్రం ఎఫ్సీఐ యూనియన్ నాయకులు పాండునాయక్, మాడుగులపల్లి మండల అధ్యక్షుడు షేక్ అఫ్జల్, ఉత్తమ ఫోటోగ్రఫీ నంది అవార్డు గ్రహీత బొంగరాల శ్రీనివాస్ విశాఖ ఇండస్ట్రీ ఐఎన్టియుసి నాయకులు కృష్ణారెడ్డి కందుల శ్రీనివాస్ మిర్యాలగూడ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి బుచ్చిరెడ్డిలు పాల్గొన్నారు.



### జీవో 36 ను పోరాడి సాధించుకున్న మినీ అంగన్వాడి టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సునీత, జయలక్ష్మి

మిర్యాలగూడ, మే 6:- సిఐటీయు నిరంతర పోరాటాల ఫలితమే జిఓ 306 విడుదల అని అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.సునీత, ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి , ఉపాధ్యక్షులు సాంబమ్మ, నల్లగొండ జిల్లా అధ్యక్షులు బొందు పార్వతిలు మినీ అంగన్వాడీ టీచర్స్ ను మెయిన్ అంగన్వాడీ టీచర్స్ గా అప్ గ్రేడ్ చేయాలని రాష్ట్ర మంత్రులు, అధికారులు, ఎంపీలు,ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు సమర్పించి సిఐటియు ఆధ్వర్యంలో నిరంతరం చేసిన పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం మినీ అంగన్వాడీ టీచర్స్ ను మెయిన్ అంగన్వాడీ టీచర్స్ గా అప్ గ్రేడ్ చేస్తూ 306 జీఓను విడుదల చేసిందన్నారు. పోరాడి విజయం సాధించిన 4 వేల మంది మినీ అంగన్వాడీ టీచర్లకు అభినందనలు, అండగా నిలబడ్డ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. జిఓలో 12 నెలల పెండింగ్ వేతన బకాయిలపైన రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదనీ తక్షణమే స్పష్టత ఇవ్వాలన్నారు. 12 నెలల పెండింగ్ వేతన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని, పెండింగ్ వేతనాలకు సరిపడ బడ్జెట్ ను వెంటనే విడుదల చేయాలని కోరారు.




## పదవ తరగతి టాపర్లను అభినందించిన జిల్లా విద్యాధికారి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 6

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని అల్లీపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో చదివి పదవ తరగతిలో ఉత్తమ మార్కులు పొంది ప్రతిభ కనబరిచిన విద్యార్థి, విద్యార్థినిలను జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము అభినందించారు. వీరికి విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను, సహకరించిన తల్లిదండ్రులను ఈ సందర్భంగా అభినందించారు. అలాగే మునుముందు బాగా చదవి మంచి మార్కులు తెచ్చుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రాథనోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ డిప్యూటీ మేయర్ కు వినతి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 6.. దివ్యాంగుల చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ మర్యాదపూర్వకంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశా రు. ప్రతినెల దివ్యాంగుల పింఛన్ ఒకటో తేదీ నుంచి ఐదో తేది వరకు వరకు అందజేసేవిదంగా విధంగా ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ మేయర్ కి వినతి పత్రం అంద జేశారు.



## మాందోరి గాలయ్య - వజ్రమ్మ వివాహ వార్షికోత్సవం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 06

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పెయింటర్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు మాందోరి గాలయ్య - వజ్రమ్మ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి మిత్రులు, సోదరులు, అభిమానులు వారి శ్రీ చందు కన్సల్టెంట్ ఆఫీసులో కేక్ కట్ చేపించి శాలువా తో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా ద్వారా కూడా వారి యొక్క మిత్రులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలియజేశారు.




## ప్రతి కార్యకర్త ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతిపక్షాల ఆరోపణలు తిప్పి కొట్టాలి..

### పార్టీ బలోపేతానికి సంస్థాగత నిర్మాణం

### -డిసిసి అధ్యక్షులు అండె సంజీవరెడ్డి..

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 06

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ ఇన్చార్జీలు పులి అనిల్, ధన్వంతి, అందెం సంజీవరెడ్డి పాల్గొని మాట్లాడుతూ, గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సంస్థాగత పార్టీ కమిటీలను టిపిసిసి నిర్వహిస్తుందని అన్నారు. పార్టీలో అనేక సంవత్సరాలుగా కష్టపడుతూ ఉన్న కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 20 వరకు అన్ని కమిటీలు పూర్తి అవుతాయని తెలిపారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతిపక్షాల ఆరోపణలు తిప్పి కొట్టాలని, రాహుల్ గాంధీని ప్రధానిని చేసే వరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఏఎంసి చౌటుప్పల్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, జిల్లా మాజీ అధ్యక్షురాలు నీలం పద్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, కరెంటుతో శ్రీనివాస్ నాయక్, సుర్వి నర్సింహ గౌడ్, నియోజకవర్గ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ జడ్పిటిసి లు చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, విరమళ్ళ భానుమతి, మాజీ ఎంపీపీలు గుత్తా ఉమ, బుజ్జి నాయక్, జక్కిడి జంగారెడ్డి, చెన్నగొని అంజయ్య గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, కొయ్యడ సైదులు, బక్క శ్రీనాథ్, ఊదరి నరసింహ, ఢిల్లీ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వం కై పోరాడుదాం మహిళలపై హింసనువ్యతిరేకిద్దాం

### ఉస్తేల సృజన,నేదునూరి జ్యోతి భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి






దేవరకొండ మే 06 వార్త మిర్రర్ కేంద్ర ప్రభుత్వం మహిళల శక్తి గురించి మాట్లాడుతుంది కానీ మహిళా శక్తిని నిర్వీర్యం చేసే సనాతన ధర్మాలను పాటించాలని నిరంకుశంగా వ్యవహరిస్తుందని దీనికి వ్యతిరేకంగా మహిళా లోకం ఉద్యమించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు సృజన పిలుపునిచ్చిందిమంగళవారం రోజున దేవరకొండ పట్టణంలోని పల్లా పర్వత్ రెడ్డి భవన్లో జరిగిన భారత జాతీయ మహిళా సమాఖ్య దేవరకొండ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం సందర్భంగా జెండా ఆవిష్కరించిన భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన అనంతరం లింగంపల్లి అనిత అధ్యక్షతన జరిగిన మహిళా సమాఖ్య జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య ముఖ్య అతిథులుగా హాజరైన మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి ఉస్తేల సృజన,నేదునూరి జ్యోతి మాట్లాడుతూ...... కేంద్ర ప్రభుత్వం మహిళా శక్తి గురించి ఆహార నియంత్రణ గురించి మాట్లాడుతూనే వ్యవస్థీకృత హింసకు పాల్పడడం జరుగుతుంది విద్య ఆరోగ్యం అంగట్లో సరుకుగా మారాయి పేదరికం ఆకలి చావులు అరికట్టడానికి 80 కోట్ల కుటుంబాలకు ఐదు కిలోల ధాన్యాన్ని కేంద్రం ఉచితంగా ఇవ్వవలసి వస్తుంది అంటే పేదరికం యొక్క తీవ్రత ఎంత ఉందో అర్థం అవుతుంది. పేదరికం అనివార్యంగా మహిళలపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతుంది ఎందుకంటే వారు తమ ఆరోగ్యము ఆకలి కంటే కుటుంబానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి గ్రామీణ పట్టణ ప్రాంతాలలో మహిళల వేతనాలు వ్యత్యాసలతో ఉన్నాయి పారిశుద్ధ కార్మికుల నుండి ఉపాధ్యాయులు ప్రొఫెసర్లు శాస్త్రవేత్తలు డాక్టర్ల వరకు కాంట్రాక్ట్ పద్ధతుల్లో నియమించడం ద్వారా వారి శ్రమ శక్తిని దోచుకుంటూ శాశ్వత ఉద్యోగాల్లో మహిళల యొక్క భాగస్వామ్యాన్ని తగ్గిస్తున్న సమాన పనికి సమాన వేతనం అందరిని ద్రాక్షగా మిగిలిపోయింది గ్రామీణ ప్రాంతాల్లో 100 రోజుల పనిలో కూడా సమాన వేతనం ఇవ్వడం లేదు ప్రపంచ ఆకలి సూచికలో 127 దేశాలలో భారత్ ఐదవ స్థానములో ఉండటం సిగ్గుచేటైన విషయం రాజకీయ పార్టీలలో సామాజిక కోణం నుండి మహిళల యొక్క భాగస్వామ్యాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది చట్ట సభలలో నామినేటెడ్ పోస్టులలో 50 శాతం మహిళా రిజర్వేషన్లు కల్పించడం ద్వారా దేశ అభివృద్ధిలో మహిళా భాగస్వామ్యాన్ని సాధించడం సాధ్యమవుతుంది రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పడా న్ని స్వాగ తి స్తున్నామన్నారు కానీ అది రాజకీయ నిరుద్యోగా న్ని నివారించేది కాకూడదని సామాజిక ఆర్థిక సాంఘిక వెనుకబాటుతనాన్ని పోగొట్టడానికి వినియోగించాలన్నారు అద్దె బస్సులు పెట్రోల్ బంకులు కాంట్రాక్టులు మహిళలకు ఇస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం అది ఏ మహిళలకు ఇస్తున్నారో ఎంపిక ఏ ప్రాతిపదికను చేస్తున్నారో చెప్పాలని అన్నారు ప్రజా పాలన పేరుతో నడుస్తున్న ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఆడబిడ్డ పెళ్లికి తులం బంగారము మహిళా సాధికారి త కు నెలకు 2500 ఇప్పటికీ అమలు కాలేదని వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు పొదుపు సంఘాల మహిళలు అభయ హస్తం పథకం కింద లక్షల రూపాయలు కట్టారని వాటిని వెంటనే అందజేయాలనీ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా, మహిళా సమాఖ్య నల్లగొండ జిల్లా కన్వీనర్ గిరి రమ,మహిళా సమాఖ్య నియోజకవర్గ నాయకులు లింగంపల్లి అనిత, బొల్లె మంజుల,పల్లె జ్యోతి, సోమిడి అలివేలు,గ్యార సంగీత,ముదిగొండ సరిత, కాటం జ్యోతి, పాత్లావత్ బద్ది,జూలూరి మమత,జాహిర్ నిషా బేగం,గంగిడి సుజాత, నల్లవెల్లి స్వాతి, దాసరి గెల్వమ్మ, కదారి పార్వతమ్మ కేశమోని సత్యమ్మ, జూలూరి సోమమ్మ, బొడ్డుపల్లి శ్వేత, నల్ల ఇంద్రమ్మ, కావలి చంద్రమ్మ, ఉదుత లింగమ్మ, దేప వసంత, తదితరులు ఉన్నారు. అనంతరం మహిళా సమాఖ్య దేవరకొండ నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# రోహింగ్యాలను కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలే పెంచి పోషిస్తున్నాయి

### ప్రభుత్వం, పోలీస్ వైఫల్యాల వల్లే రోహింగ్యాలకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు

### - శ్రీరాములు అందెల

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి...మే 6 :

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం లో అక్రమంగా నివాసముంటున్న రోహింగ్యాల స్థావరాల వద్దకు మంగళవారం ఉదయం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు చేరుకొని రోహింగ్యాల బస్తీలలో పర్యటించి వారికి ఉన్న శరణార్థి గుర్తింపు కార్డులను పరిశీలించే క్రమంలో రోహింగ్యాల వద్ద ప్రభుత్వ అధికార ఆధార్ కార్డులు, ఓటర్ గుర్తింపు కార్డు, రేషన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు, మొబైల్ ఫోన్లు సిమ్ కార్డులు వాహనాలు కలిగి ఉండడం బయట పడ్డాయి. ఈ సందర్భంగా శ్రీరాములు వారిని ప్రశ్నించగా వారి నుండి ఎలాంటి సమాధానం రాకపోవడం కాగా వారు తాము 20 వేల మందికి పైగా ఉన్నామని అందరి వద్ద కూడా ఉన్నాయని సమాధానం ఇచ్చారు ఈ నేపథ్యంలో శ్రీరాములు బాలాపూర్ పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ ప్రభుత్వం మరియు పోలీస్ వైఫల్యాల కారణాలవల్లే రోహింగ్యాలకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు వస్తున్నాయని అక్రమంగా వాహనాలు పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు యుద్ధ సమయంలో వీరంతా పాకిస్తాన్ కి సపోర్ట్ చేస్తే మన రక్షణ విషయంలో భరోసా లేనట్లే అని, పాతబస్తీల్లో చేసే ఊరేగింపులో వీరంతా స్థానిక ముస్లిం గుంపుతో కలిసి పాలస్తీనా జెండాలు, రోహింగ్యాల జండాలు కూడా ఎగరవేస్తున్నారని, రోహింగ్యాల పేరుతో ఫుట్ బాల్ కూడా ఆడుతున్నట్లు సమాచారం ఉందన్నారు. పహల్గామ్ దాడి అనంతరం పాకిస్తాన్ నుంచి కాకుండా మీరు లాంటి అంతర్గత శత్రువుల నుంచి కూడా మనకు ముప్పు ఉందని తెలిపారు. మన దేశం ధర్మ సత్రం కాదని మన ప్రాణాలు తీయాలనుకునే ఇలాంటి రాక్షసులకు భాగ్యనగరం అడ్డాగా మారడం విచారకరమని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీరిని పంపించే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఒక్కొక్క ఇంట్లో 30,40 మందికి పైగా నివాసం ఉంటున్నారని,



రోహింగ్యాలు నివాసం ఉంటున్న అన్ని స్థావరాలకు అక్రమంగా కరెంటు కనెక్షన్ తీసుకోవడం, నల్ల కనెక్షన్ తీసుకోవడం ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మనం పన్నులు కడితే రోహింగ్యాలకు, బంగ్లాదేశీయులకు ఫ్రీ రైస్ ఇతర పథకాలు అందిస్తున్నారు, కరెంటు బిల్లులు కట్టరు, ఇంటి పన్నులు కట్టరు, నల్ల బిల్లు కట్టరు ఇది ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువులంతా మేలుకోవాలని అందుకే భారతదేశనికి సిఏఏ, ఎన్ఆర్సిలను అమలు చేసి అక్రమ రోహింగ్యాలు, బంగ్లాదేశీయులను దేశం నుంచి పంపివేయాలని అందుకు హిందూ బంధువులంతా పార్టీలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, వివిధ మోర్చా ల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

### మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య...

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 06

చౌటుప్పల్ మండలం మసీదుగూడెం, పెద్ద కొండూరు, గ్రామంలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను వారి సమస్యలను అడిగి తెలుసుకుని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని మార్కెట్ నిర్వాహకులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లు కాటపల్లి నవీన్ గౌడ్, బోయ వెంకట్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, ఎండి గౌస్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి..

### తూప్రాన్ పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచల శ్రీనివాస్.

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది మే 06

చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట్ గ్రామంలో గంధం సురేష్ కుటుంబం కు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సాకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిధి కింద 34,000 ముప్పై నాలుగు వేలు రూపాయలు చెక్ ను చౌటుప్పల్ మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి సిప్పర్స్ తో తూప్రాన్ పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీమ్ముల వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్పా జంగారెడ్డి, వర్కురి యాదయ్య, గంధం ఆంజనేయులు, పరిదం శేఖర్, మంటిపల్లి రాజు, పగడాల శ్రీను , పరిదం సురేష్,బాతరాజు నర్సింహా,జంగిలి జంగయ్య,గంధం శంకర్,గంధం పద్మయ్య, గంధం అశోక్,కంకణాల సాయి, చెంచల నర్సింహా తదితరులు పాల్గొన్నారు..

## కేఎల్ఐ కాలువలో మహిళ మృతి కలకలం..





కల్వకుర్తి మే 6 వార్త మిర్రర్ ప్రతినిధి:-నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని కేఎల్ఐ కాల్వలో పడి మహిళ మృతి చెందిన ఘటన కల్వకుర్తి మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన ప్రభావతి (40) ఉదయం పంజుగుల గ్రామ రోడ్డులోని కేఎల్ఐ కాల్వలో శవమై కనిపించడంతో చుట్టుపక్కల స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. మృతికి గల కారణాలు ఆరా తీయగా మృతురాలు ప్రభావతి తాగుడుకి బానిసై పలుమార్లు ఇంటి బయటకి వెళ్ళిపోయి మళ్ళీవచ్చేదని, అదే విధంగా సాయంత్రం ఇంట్లో నుంచి వెళ్ళిపోయి అర్ధరాత్రి వరకు రాకపోవడంతో కుటుంబీకులు వెతికిన ఆచూకీ దొరకలేదు. కేఎల్ఐ కాల్వలో శవమై కనిపించింది. మృతురాలికి కొడుకు, కూతురు ఉన్నారు. భర్త ఓ సర్కారు పాఠశాలలో ఉద్యోగం చేస్తున్నాడని తెలిసింది. మద్యం సేవించి కల్వకుర్తి నుంచి కేఎల్ఐ కాల్వ వద్దకు దాదాపు 2 కిలో మీటర్ల దూరం ఉంటుంది. మృతురాలిని ఎవరైనా తీసుకెళ్లి చంపి కాల్వలోకి నెట్టారా%8ా% లేక ఆత్మహత్య చేసుకుందా%8ా%? అనే వివరాలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాల్సి ఉంది. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్ట్ మార్టం జరిగాక మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 06

చౌటుప్పల పట్టణ కేంద్రం లక్కారం క్యాంప్ ఆఫీస్ వద్ద మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులు తంగడపల్లి, లక్కారం,లింగోజిగూడెం, లింగారెడ్డిగూడెం,లకు వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయినా 11 చెక్కులను చౌటుప్పల్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, నాయకులు మోగదాల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాసరెడ్డి, బొంగు జంగయ్య గౌడ్, కోయడ సైదులు గౌడ్, బాబా షరీఫ్, బత్తుల విప్లవ్ గౌడ్, అనుభయ్, కేతరాజు అచ్చయ్య, పందుల రాజేష్ గౌడ్, ఉదరి నరసింహ, బండమీది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'సూపర్‌స్టార్ స్వేర్' కమింగ్ సూన్..!



కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న విషయం తెల్సిందే. ఇటీవలే లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' సినిమాను రజనీకాంత్ పూర్తి చేసిన విషయం తెల్సిందే. భారీ అంచనాల నడుమ రూపొందిన కూలీ సినిమాను ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. కూలీ సినిమాలో రజనీకాంత్ మాత్రమే కాకుండా టాలీవుడ్ కింగ్ నాగార్జున, కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర, మలయాళ స్టార్ నటుడు సౌబిన్ షాహిర్ లు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కూలీ సినిమా స్టార్ కాస్టింగ్ భారీగా ఉండటంతో అంచనాలు అదే స్థాయిలో ఉన్నాయి. కూలీ సినిమాకు ఏమాత్రం తగ్గకుండా రజనీకాంత్ తదుపరి సినిమా 'జైలర్ 2' ఉండబోతుంది.నెల్సన్ దిలీప్ దర్శకత్వంలో రూపొందిన జైలర్ సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. రజనీకాంత్ కెరీర్ ఖతం అనుకుంటున్న సమయంలో వచ్చిన జైలర్ సినిమా అత్యధిక వసూళ్లు నమోదు చేసి రికార్డ్ ని నమోదు చేసిన విషయం తెల్సిందే. రజనీకాంత్‌కి జైలర్ సినిమా కచ్చితంగా మరో అయిదు సంవత్సరాల వరకు వరుస సినిమాలు చేసే విధంగా బూస్ట్‌ను ఇచ్చింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. జైలర్ సూపర్ హిట్ అయిన నేపథ్యంలో ఆ సినిమాకు సీక్వెల్‌ను చేయాలని నెల్సన్ దిలీప్ అప్పుడే నిర్ణయించుకున్నాడు. దాదాపు ఏడాది పాటు వర్క్ చేసి చివరకు సినిమా స్క్రిప్ట్‌ను రెడీ చేశాడు. ఇటీవలే సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అయింది.రజనీకాంత్ జైలర్ సినిమాలో మరో సూపర్ స్టార్ నటించే అవకాశాలు ఉన్నాయి. మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ జైలర్ 2 లో నటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మోహన్ లాల్ హీరోగా నటించిన ఎల్ 2 సినిమా రేపు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ నేపథ్యంలో మీడియా సమావేశంలో మోహన్ లాల్ పాల్గొన్నారు. ఆ సమయంలోనే తాను ఎల్ 2 సినిమాతో బిజీగా ఉన్న సమయంలో కోలీవుడ్ నుంచి చాలా సినిమాలు వచ్చాయి. వాటికి నేను ఒప్పుకోలేక పోయాను. ఎల్ 2 సినిమాను ముగించిన నేపథ్యంలో త్వరలోనే తమిళ్ సినిమాల్లో నటిస్తాను అన్నాడు. అంతే కాకుండా జైలర్ 2 సినిమా కోసం తనను సంప్రదించారని కూడా మోహన్ లాల్ చెప్పుకొచ్చాడు.జైలర్ 2 మేకర్స్ పిలిస్తే తప్పకుండా ఆ సినిమాలో నటించేందుకు సిద్ధం అంటూ మోహన్ లాల్ ఓపెన్‌గా ప్రకటించాడు. దాంతో నెల్సన్ దిలీప్ కచ్చితంగా మోహన్ లాల్‌ను సంప్రదించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. సూపర్ స్టార్ రజనీకాంత్ సినిమాలో మరో సూపర్ స్టార్ మోహన్ లాల్ నటిస్తే ఏ రేంజ్‌లో క్రేజ్ ఉంటుందో, ఏ స్థాయిలో సినిమాకు బజ్ క్రియేట్ అవుతుందో ఊహకు సైతం అందడం లేదు.ఇలాంటి ఒక క్రేజీ ప్రాజెక్ట్‌ను నెల్సన్ దిలీప్ ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తే కచ్చితంగా ఆయన జన్మ ధన్యం అంటూ సినీ ప్రేమికులు అంటున్నారు. ఈ సూపర్ స్టార్ స్వేర్ సినిమా ఎప్పుడు వస్తుందా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. జైలర్‌లో రజనీకాంత్‌తో పాటు కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ నటించిన విషయం తెల్సిందే. కనుక సూపర్ స్టార్ స్వేర్ రిపీట్ అయితే జైలర్ 2 కూడా సెన్సేషనల్ విజయాన్ని సొంతం చేసుకోవడం ఖాయం.

**కేవలం దుస్తులు మాత్రమే కాదు, సోనమ్ గ్రేస్ యొక్క ప్రకటన**



**శ్రమలేని గాంభీర్యం: మేఘా శుక్లా అందం మరియు విశ్వాసాన్ని బంధించింది**



## ఆరెంజ్ లానే ఆ సినిమా క్లిక్ అవుతుందా..?



ఈమధ్య స్టార్ సినిమాల రీ రిలీజ్ హంగామా ఫ్యాన్స్ ని ఫుల్ ఖుషి చేస్తుంది. ముఖ్యంగా ఒకప్పుడు సూపర్ హిట్టైన సినిమా రీ రిలీజ్ అంటే ఒక రేంజ్ క్రేజ్ ఉండేది కానీ ఈమధ్య ఫ్యాన్స్ అప్పుడు ఫ్లాపైన సినిమా రీ రిలీజ్ ని కూడా సూపర్ గా ఎంజాయ్ చేస్తున్నారు. అదేంటి ఒకే సినిమా స్ట్రైట్ రిలీజ్ చేస్తే ఫ్లాప్ రీ రిలీజ్ టైం లో హిట్టు అదెలా అంటే.. అప్పుడు సినిమాను అర్థం చేసుకోలేని ఫ్యాన్స్ అర్రె మనం ఒక మంచి క్లాసిక్ సినిమాను ఫ్లాప్ చేశామన్న ఆలోచన వస్తుంది. దాని వల్ల రీ రిలీజ్ టైం లో అలాంటి సినిమాలకు సూపర్ క్రేజ్ ఏర్పడుతుంది. అలా వచ్చి రీ రిలీజ్ టైంలో రికార్డ్ అందుకున్న సినిమాల లిస్ట్ లో అరెంజ్ ఉంది. రామ్ చరణ్ బొమ్మరిల్లు భాస్కర్ కాంబోలో వచ్చిన ఆరెంజ్ సినిమా అప్పుడు అంచనాలను అందుకోలేదు. అప్పుడు సినిమాను కాదన్న ఆడియన్స్ అండ్ ఫ్యాన్స్ ఇప్పుడు ఆహా ఓహో అనేస్తున్నారు. సినిమా అప్పుడు జనాలకు ఎందుకు ఎక్కలేదు ఇప్పుడు ఎందుకు నచ్చుతుంది అన్నది చెప్పడం కష్టమే. కానీ ఆరెంజ్ రీ రిలీజ్ హిట్ తో ఇలా అంచనాలతో వచ్చి ఫ్లాపైన సినిమాలు రిలీజ్ చేసే ప్లాన్ చేస్తున్నారు. అది కూడా హిట్ అయ్యే కంటెంట్ ఉండి ఆడియన్స్ ఆదరణకు నోచుకోని సినిమాలు కొన్ని ఉన్నాయి. ఈ క్రమంలో ఏప్రిల్ 8 అల్లు అర్జున్ బర్త్ డే కానుకగా ఆర్య 2 ని రీ రిలీజ్ చేయబోతున్నారట. ఆర్య తో సూపర్ హిట్ కాంబోగా ఏర్పడ్డ సుక్కు, అల్లు అర్జున్ చేసిన రెండో ప్రయత్నం అది. ఐతే ఆ సినిమా కమర్షియల్ లెక్కలు ఎలా ఉన్నా కొంతమంది ఆడియన్స్ కి నచ్చింది. ఐతే రీ రిలీజ్ లో సినిమా తప్పకుండా నెక్స్ట్ లెవెల్ క్రేజ్ తెచ్చుకుంటుందని అంచనా వేస్తున్నారు.

ఆర్య 2 ఒక మంచి లవ్ స్టోరీ.. ఫ్రెండ్ కోసం ప్రేమను త్యాగం చేసే హీరో కథ. సుకుమార్ మార్క్ స్క్రీన్ ప్లే మ్యాజిక్ ఉంటుంది. ఐతే సినిమా ఆర్య రేంజ్ హిట్ కాలేదు. అఫ్కోర్స్ దేవి పాటలు నెక్స్ట్ లెవెల్ అనిపించినా ఎందుకో సెన్సేషన్ అవ్వలేదు. అందుకే రీ రిలీజ్ తో ఆర్య 2 సక్సెస్ చేయాలని చూస్తున్నారు. అల్లు ఫ్యాన్స్ కూడా ఆర్య 2 రీ రిలీజ్ కోసం ఎదురుచూస్తున్నారు. సో ఆరెంజ్ తర్వాత ఆర్య 2 రీ రిలీజ్ తో రికార్డులు కొడుతుందేమో చూడాలి.